



**19వ వసంతంలోకి ...**

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు 9


# జూబ్లీహిల్స్‌లో మౌలిక సదుపాయాలు దారుణం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన వైఫల్యంపై బీజేపీ విమర్శలు
- వెంకటగిరిలో ప్రధాని నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని వీక్షించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- లంకల దీపక్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం
- తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కనీస మౌలిక వసతులు కూడా లేవని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనూ అభివృద్ధి పరంగా పూర్తిగా వెనుకబడి ఉందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని వెంకటగిరి ఆఫీసర్స్ కాలనీలో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం గౌతమ్ రావు మీడియాతో మాట్లాడుతూ, జూబ్లిహిల్స్ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క ప్రగతీ జరగలేదు. ఇప్పుడు కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో కూడా పరిస్థితి మారలేదు" అని మండిపడ్డారు. జూబ్లిహిల్స్ అంటే ప్రజలకు అభివృద్ధి చిహ్నంగా అనిపించినా,

మిగతా 2లో

# నవీన్ యాదవ్ నాయకత్వం జూబ్లీహిల్స్ ప్రజలకు ఎంతో అవసరం

- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదు.. ఉపయోగించుకోలేని బియ్యాన్ని పంపిణీ చేశారని ఆగ్రహం
- ముఖ్యమంత్రి, మంత్రులు నవీన్ యాదవ్‌కు అండగా ఉంటారని భరోసా




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన కారణంగా కుంటపడిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజలకు నిత్యఅవసరైన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రేస్ ప్రభుత్వం నేడు 150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుర్తు చేశారు. శ్రీరాంనగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను కార్పొరేషన్ చైర్మెన్లు మాల్‌రెడ్డి రామ్‌రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్ధి నవీన్ యాదవ్‌తో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్ధేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పేరుకు జూబ్లీహిల్స్ అయినా నియోజకవర్గంలో నివసిస్తున్న 90 శాతం పేదమధ్య తరగతి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఖైరతబాద్‌గా ఉన్న కాలంలో ఇక్కడ అభివృద్ధి చేసింది కాంగ్రెస్సే, నేడు చేయబోయేది కాంగ్రెస్సే అని ప్రజలకు గుర్తు చేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు తీరాలంటే ప్రజా సేవకు పెద్ద పీట వేస్తున్న నవీన్ యాదవ్ లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా ఉండడం ఎంతో అవసరమని సూచిస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్ని శాఖల మంత్రులు నవీన్ యాదవ్‌కు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉంటు హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్ధి భవాని శంకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్ పాదయాత్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని మహాత్మానగర్, హెచ్‌ఎఫ్‌నగర్ బస్తీలలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్ధి భవాని శంకర్‌తో

మిగతా 2లో

### శ్రీ చైతన్య స్కూల్ ముందు

# విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

- వారం రోజులు గడుస్తున్నా సమస్యను పరిష్కరించకపోవడంతో ఆగ్రహంతో స్కూల్ ముందు తల్లిదండ్రుల నిరసన
- జిహెచ్ఎంసి అధికారులు వెంటనే సీజ్‌ను తొలగించాలని డిమాండ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయడంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని

మిగతా 2లో

### పదవులు ముఖ్యం కాదు

# ప్రజా శ్రేయస్సే ముఖ్యం

- గ్రేటర్‌లో ఏ డివిజన్‌కు రాని నిధులు వనస్థలిపురంకు తెచ్చాము
- టి. పిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్
- సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వనస్థలిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాను
- శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ శ్రీనివాసపురం కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులకు టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలతో కలిసి కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో



యూసఫ్ గూడ బిఆర్ఎస్ నాయకులు అప్పాల సురేంద్ర యాదవ్ సోదరుడు శ్రీశైలం యాదవ్ కుమార్తె జాగ్రుతి వివాహానికి హాజరై కేటీఆర్, హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి, సతీష్, సంతోష్ వధూవరులను ఆశీర్వదించారు. కేటిఆర్ రాకతో వాతావరణం మరింత సందడిగా మారింది. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

## పదవులు ముఖ్యం కాదు ప్రజా శ్రేయస్సే ముఖ్యం

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధు యాష్కి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం నివాసయోగ్యమైన ప్రాంతమని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో తాను అమెరికాలో సంపాదనను, ఉద్యోగాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడిగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో సమస్యలను తన బాధ్యతగా పరిష్కరిస్తున్నానన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత భారీగా నిధులు తెప్పించి నియోజకవర్గంలోని కాలనీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. జిహెచ్ఎంసి లోనే వనస్థలిపురంకు అత్యధికంగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ ఒంటరి తనంగా బాధపడకుండా కమ్యూనిటీ హాళ్లలో క్యారం,చెస్ లాంటి వ్యాపకాలతో కాలక్షేపం చేసినపుడే మంచి ఆరోగ్యంగా ఉండగలరని సూచించారు. కార్పోరేటర్ రాగుల వెకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని అందులో భాగంగానే కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. కాలనీ వాసుల కోరిక మేరకు కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు, సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, అశోక్‌గౌడ్, పన్యాల రాజశేఖర్‌రెడ్డి, గణేష్, శ్రీనివాసపురం కాలనీ సంక్షమ సంఘం అధ్యక్షులు పి. గోపాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ కె. నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు పి. ప్రభాకర్‌రెడ్డి, అంతటి వెంకటేష్‌గౌడ్, జాయింట్ సెక్రటరీలు గుజ్జ ప్రభాకర్‌రెడ్డి, సి. సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. చంద్రయాదవ్, కల్చరల్ సెక్రటరీ గడ్డం శ్రీను, ఇసి మెంబర్స్ జైపాల్‌రెడ్డి, జె. లక్ష్మయ్య, నర్సింహ్మాగుప్తా, యం. ప్రకాష్‌నాద్, సిహెచ్. యుగంధర్, రాజీవ్‌రెడ్డి, రామక్రిష్ణ, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరీందర్‌రెడ్డి, సతీష్, రవీంద్రనాద్, అబ్బనగోని అజయ్‌యాదవ్, మహేష్ యాదవ్, జీవన్‌రెడ్డి, జగత్‌రెడ్డి, చెన్నారెడ్డి, చంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజర్స్ యూనిసెక్స్ సెలూన్ ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని అల్కాపూరి కాలనీలో పింటు ఆధ్వర్యంలో సీజర్స్ యూనిసెక్స్ సెలూన్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ సెలూన్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సాయి కిరణ్, ఉప్పల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్ తో పాటు శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, . సుదర్శన్ రెడ్డి, అధ్యక్షుడు,శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కాలనీ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .నవీన్ యాదవ్ కి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి. విజయ రెడ్డి. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

## 2పుస్తకాల ఆవిష్కరణ!

### మానవసంబంధాలను మెరుపర్చే కవిత్వం రావాలి : జ్వలిత




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్,విశాల సాహిత్యఅకాడమీ ఆధ్వర్యంలో 2 పుస్తకాల ఆవిష్కరణ సుందరయ్య విజ్ఞానకేంద్రం బాగ్‌లింగంపల్లిలో జరిగింది.పూర్వ బీసీ కమిషన్ ఛైర్మెన్ బీఎస్ రాములు రచించిన "ఒక సామాన్యుని జీవన గమనంలో అఖిల భారత పర్యటన, విభిన్న ఉద్యమాలు"-అనే పుస్తకంతో పాటు మామిడిపెల్లి ఇంద్రాణి యువ కవయిత్రి రాసిన తొలి కవిత్వం 'ఇంద్ర-కమలం ' పుస్తకం ఆవిష్కరణ జరిగింది. డా.బిక్కికృష్ణ సభకు అధ్యక్షత వహించారు.'బహుళ'ఎడిటర్ సంగిశెట్టి శ్రీనివాస్, డా.జెల్ది విద్యాధర్‌రావు, జాజుల గౌరి(బీజేపీ, రచయిత్రి), నేటినిజం -బైసాదేవదాసు, ఉద్యమనేత నారగోని, డా.అనంత పద్మనాభరావు, డా.రాధాకుసుమఅతిథులుగా పాల్గొన్నారు.ప్రకృతిపై కవిత్వమే గాక సమాజారనికి ఉపయోగపడే కవిత్వాన్ని రాయాలని కవయిత్రి జ్వలిత పేర్కొన్నారు.యువకవులు, వృద్ధకవులు కలసి సాహిత్యాన్ని పరిపూర్ణం చేయాలని కోరారు. సమాజం, మనుషులకు ఉపయోగపడేలా ,మానవ సంబంధాలకు ఉపయోగపడేలా రచనలు ఉండాలని జ్వలిత సూచించారు.రైతుబిడ్డ ఇంద్రాణిని ఆమె అభినందించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,కులసంఘాల నుండి రచయితలు రావడంతో బహుజన వాదం సమాజంలో విస్తృతంగా భావజాల వ్యాప్తి జరిగిందని ఉద్యమనేత నారగోని అన్నారు.సంగిశెట్టి మాట్లాడుతూ విప్లవకారులు గన్ను చేతపట్టిఅడవుల్లో ఉండి సమాజమార్పుకు కృషిచేసే పద్ధతి మాని మొదట్నుంచి ప్రజల్లోనే ఉంటూ ప్రజాస్వామ్యపద్ధతిలో పనిచేసి ఉంటే నేటి సమాజం మరింత మెరుగ్గా ఉండేదని అభిప్రాయపడ్డారు.ఎరుకల లిపిని ఇంద్రాణి కనుగొనడం గొప్ప విజయమని జాజుల గౌరీ పేర్కొన్నారు. వ్యక్తిత్వం ఓ శక్తి అని , ఎరుకల లిపికోసం పాఠశాల విద్య నుండే ఇంద్రాణి కృషిచేయడం సాహసం అన్నారు.

## జూబ్లిహీల్స్‌లో మౌలిక సదుపాయాలు దారుణం

**మొదటి పేజి తరువాయి :**వాస్తవం పూర్తిగా భిన్నమని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీళ్లతో రోడ్లు మొత్తం మురుగుకంపులుగా మారాయి. బస్తీల్లో కనీస వసతులు కూడా లేవు. ప్రజలకు తాగునీరు అందడం లేదు. వీధులు, లైటింగ్, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తు %-% ఏదీ సక్రమంగా జరగడం లేదు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏదీ చేయలేదు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా కొత్తగా ఏమీ చేయకపోయినా, ఎన్నికల సమయానికే అభివృద్ధి హామీలు ఇవ్వడం విడ్డూరం" అని గౌతమ్ రావు విమర్శించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీపై కూడా ఆయన ఎద్దేవా చేశారు. "ఇప్పటివరకు పదేళ్ల పాలనలో ఏమీ చేయని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ఉపఎన్నికల్లో మళ్లీ మాకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదం" అని ఆయన అన్నారు. జూబ్లిహిల్స్ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి, నియోజకవర్గ అభివృద్ధికి కిషన్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, లైటింగ్, కాలనీల అభివృద్ధి వంటి అంశాల్లో కేంద్ర సహకారంతో పనులు జరుగుతున్నాయి. జూబ్లిహిల్స్ నిజమైన ఆధునిక నగరంగా మారాలంటే ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలి" అని గౌతమ్ రావు పేర్కొన్నారు. అలాగే, "ఇప్పటివరకు ఇచ్చిన అవకాశాలు వృథా అయ్యాయి. ఈసారి జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపిస్తే మౌలిక సదుపాయాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. బీజేపీకి ఓటు అంటే అభివృద్ధికి ఓటు" అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు."కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించి, జూబ్లిహిల్స్‌ను హైదరాబాద్‌లోనే అత్యంత మోడర్న్, లివబుల్ ఏరియాగా తీర్చిదిద్దుతాం. కిషన్ రెడ్డి సారథ్యంలో బీజేపీ నేతృత్వం స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది" అని గౌతమ్ రావు స్పష్టం చేశారు.'మన్ కీ బాత్' కార్యక్రమం సందర్భంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు కూడా ఈ అభిప్రాయాలకు మద్దతు వ్యక్తం చేశారు. ప్రజలతో విస్తృతంగా మాట్లాడిన గౌతమ్ రావు, స్థానిక సమస్యలను సమీక్షించి, కేంద్రం ద్వారా నిధులు తెచ్చి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.జూబ్లిహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఈ విధంగా మౌలిక సదుపాయాల అంశాన్ని ముందుకు తెస్తోంది. స్థానిక ప్రజల్లో అభివృద్ధి పట్ల ఆకాంక్షలు పెరుగుతుండగా, బీఆర్ఎస్ %-% కాంగ్రెస్ వైఫల్యాలను బీజేపీ ప్రచార ఆయుధంగా ఉపయోగిస్తోంది. రాజకీయ విశ్లేషకుల ప్రకారం, ఈ వ్యాఖ్యలు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ బలమైన పోటీదారుగా ఎదుగుతున్న సంకేతాలు ఇస్తున్నాయి. మొత్తం మీద, జూబ్లిహిల్స్‌లో మౌలిక వసతుల సమస్యలు, ప్రజల అభివృద్ధి ఆకాంక్షలు, బీజేపీ ప్రచారం ం ఇవన్నీ కలసి రాబోయే ఉపఎన్నికల్లో ప్రధాన చర్చాంశాలుగా మారనున్నాయి.

## శ్రీ చైతన్య స్కూల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

**మొదటి పేజి తరువాయి :**

వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. "సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి. ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. "ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు.

## నవీన్ యాదవ్ నాయకత్వం జూబ్లీహిల్స్ ప్రజలకు ఎంతో అవసరం


**మొదటి పేజి తరువాయి :**కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీ.నవీన్ యాదవ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి తాను చేపట్టబోయో అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమానకి తీసుకోబోతున్న చర్యలను వివరించి ప్రజా నాయకులు దివంగత నేత పి. జానార్ధన్ రెడ్డిని చూసుకుంటు పెరిగాను. ఆయన అడుగు జాడలో నడుస్తు మీ కష్టసుఖాల్లో అండగా ఉంటాను. ఒక్క ఆవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను హస్తం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని నవీన్ యాదవ్ ఓటర్లును విజ్ఞప్తి చేశారు.



# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

## మియాపూర్ నరేన్ గార్డెన్‌లో ఘనంగా కమ్మ సంఘం వన భోజన మహోత్సవం





మియాపూర్,మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహ భావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.ఆదివారం నరేన్ గార్డెన్స్ లో పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ల కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29 వ కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్,టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్,కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నియోజకవర్గాల వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు.కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, అన్ని విధాలుగా అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి , కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు, రాజా, సత్య , బిఎల్ వి . కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను పరిశీలించండి... సునితను ఆశీర్వదించండి

## – వినయ్ భాస్కర్, విష్ణువర్దన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరిచిన సంక్షేమ పథకాలు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను బేరీజు వేసుకోవాలని ఆ పార్టీ నేతలు మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు. నవంబర్ 11న నిర్వహించు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్‌కు మద్దతుగా వారు ఆదివారం సాయంత్రం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, బంగారుమైసమ్మ తదితర బస్తీలలో ఇంటింటికి వెళ్ళి బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అమలు పరిచిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తు రానున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మాగంటి సునితను గెలిపిస్తే శాసనసభలో మీ కోసం పోరాడుతుందని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌ను గెలిపించండి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ నియోజకవర్గం ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన శ్రీనగర్ కాలనీలోని శ్రీపాద టవర్స్ అపార్ట్మెంట్ వాసులను, శ్రీనగర్ కాలనీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డను కలిసి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ కి మద్దతు ఇవ్వాలని



కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో హైదరాబాద్ నగరం గణనీయ మైన అభివృద్ధి లభించిందని, భవిష్యత్తులో కూడా నగర అభివృద్ధి కొనసాగాలంటే మాగంటి సునీత గోపినాథ్ ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, ఏకే మురుగేష్, బిఆర్ఎస్ నాయకులు జె.ఏ.సి వెంకన్న, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, అప్పు ఖాన్ , అనిత తదితరులు పాల్గొన్నా రు. అదే విధంగా మౌలాలికి చెందిన బీఆ ర్ఎస్ నాయకులు బూత్ నెంబర్ 304 లో సీనియర్ నాయకులు అమీనుద్దీన్, భాగ్యా నంద్, తుపాకుల జనార్ధన్, వేణుయాదవ్, రాజేష్ గౌడ్, కోటేశ్వర్, కె.శ్రీధర్ గౌడ్, మహేష్ గౌడ్, రాజుగౌడ్, ఇబ్రహీం తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# శభాష్ సైబరాబాద్ పోలీస్..

## అంటూ కొనియాడిన కేరళ పోలీస్ బృందం




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కేరళ రాష్ట్రం ఆలప్పుళ జిల్లా, నూరానాడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక మహిళ అదృశ్యం కేసు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్‌లో సుఖాంతమైంది. తన భార్య కనిపించడం లేదంటూ ఓ రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కేరళ పోలీసులు, దర్యాప్తులో భాగంగా సేకరించిన సాంకేతిక ఆధారాల ద్వారా ఆ మహిళ ఆచూకీ హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో, కేరళ పోలీస్ సిజు నేతృత్వంలో రాజేష్, జాయిష్, రీజని అనే నలుగురు కేరళ పోలీసు సిబ్బంది మఫ్టీలో శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. వారు బాలానగర్ సీఐ టి. నరసింహా రాజును కలిసి విషయం వివరించి, తమకు సహాయం చేయాల్సిందిగా కోరారు. ఇన్‌స్పెక్టర్ నరసింహా రాజు వెంటనే స్పందించి, సిబ్బందిని కేరళ బృందానికి సహాయకులుగా కేటాయించడమే కాక, సాంకేతిక అంశాల్లో కీలక సహకారాన్ని అందించారు. రెండు రాష్ట్రాల పోలీస్ శాఖలు అత్యున్నత సమన్వయంతో పనిచేయడంతో, గంటల వ్యవధిలోనే అదృశ్యమైన మహిళ ఆచూకీ లభించింది. పోలీసులు ఆ మహిళను ప్రోటోకాల్ ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుపరిచి, అనంతరం కేరళకు తరలించారు. కీలకమైన ఈ కేసులో చివరి నిమిషంలో సహాయం కోరినప్పటికీ, బాధ్యతగా తీసుకుని సహకరించిన బాలానగర్ పోలీసులకు కేరళ పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "నిమిషాల వ్యవధిలోనే కేసు పరిష్కారం కావడం ఎంతో సంతోషకరం" అని బాలానగర్ సీఐ నరసింహా రాజు తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ ఆపరేషన్‌లో గ్రౌండ్ లెవెల్‌లో కీలకపాత్ర పోషించిన ప్రతి పోలీసు సిబ్బందిని కేరళ బృందం ప్రశంసించారు.

# అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నప్రసాద వితరణ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ కేంద్రంలోని సహారా రోడ్డు మార్గంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి డిసెంబర్ 27 వరకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పుణ్య కార్యక్రమానికి తనవంతుగా రూ.25 వేలు విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం సభ్యులు, కొప్పుల జనార్దన్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, కళ్ళెం వెంకట్ రెడ్డి, కుమార్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

### - ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ విజ్ఞప్తి

### కమలం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు అభ్యర్ధన



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రధానమంత్రి నేతృత్వంలో బీజేపి ప్రభుత్వం దేశరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఆ పార్టీ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపి పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా వారు రహ్మత్‌నగర్‌లో ఆదివారం సాయంత్రం గడపగడపకు వెళ్ళి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది ముఖ్యంగా అనగారిన వర్గాల ప్రజలకు అన్ని సౌకార్యలు కల్పించాలన్న సంకల్పముతో రాష్ట్ర బీజేపి పార్టీ నేతలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తున్నారని తెలియజేస్తు బీఆర్ఎస్ అలాగే కాంగ్రెస్ పాలనను చూశారు. ఒక్కసారి బీజేపి పార్టీకి అవకాశం ఇచ్చి చూడండి. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి లంకాల దీపక్ రెడ్డిని గెలిపించాలని కొమురయ్య, నర్సయ్య గౌడ్ ప్రజలను అభ్యర్ధిస్తు పార్టీ కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమ ంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి

### - టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.రిజర్వేషన్ల విషయమై కోట నీలిమ ఆదివారం మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలన్నారు.అంతేకాకుండా దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తాము బిల్లు పాస్ చేశామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడుతూ పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లామన్నారు.హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు సూచించిందన్నారు.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం తిరిగి హైకోర్టును ఆశ్రయించిందని వెల్లడించారు. నవంబరు 3న ఈ కేసు హైకోర్టులో విచారణకు వస్తుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందన్నారు.నవంబరు 7న మంత్రివర్గం మరోసారి సమావేశమై స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.ఇంకోవైపు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసి ఎంతో మంది బీసీ సర్పంచ్ ఆశావహులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఊరట కల్పించిందని గుర్తు చేశారు.

# నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సంఘాల సంఘీభావం

మాదాపూర్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి కాపు, మున్నూరు కాపు సంఘాల సభ్యులు మద్ధతుగా నిలు స్తున్నారని కాపు సంఘాల సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు మిరియాల రాఘవ రావు అన్నారు. కొండాపూర్‌లోని మినర్వా గ్రాండ్ హెూటల్‌లో ఆయన ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సభలో కాపు సంఘాల ప్రతినిధులు, జూబ్లీహిల్స్ నియో జకవర్గంలో నివసిస్తున్న





కాపు సభ్యులు పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రవాణాశాఖ, బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనింగ్, లేబర్ మంత్రి వివేక్, టీపీసీసీ డిసిప్లినరీ కమిటీ వైస్ చైర్మన్ శ్యామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే వి. హనుమంతరావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. వారు సభలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కాపు, మున్నూరు కాపు సమాజం ఐక్యంగా రాబోయే ఎన్నికల్లో నవీన్ యాదవ్ కి విజయాన్ని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిరియాల రాఘవరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత సంక్షేమ పథకాలను కొనసాగించడానికి, బలపరచడానికి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాపు సమాజం ఎప్పటి నుండో కాంగ్రెస్ ప్రభుత్వానికి విశ్వాసంతో ఉన్నదని, రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లు, జిహెచ్ఎంసి ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ లో కాపు సమాజానికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడు తుందని, కాపు కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం ఖాయమని, ఈ విజయాన్ని లక్ష ఓట్ల మెజారిటీతో సాధించే కర్తవ్యాన్ని మనందరం ప్రభావవంతంగా నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మిరియాల ప్రీతం, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరామ్, దాసరి రంగారావు, శ్రీరామ్ మూర్తి, కాపు, మున్నూరు కాపు సంఘాల నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 600 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

# 'ఛాయ' బ్రాండెడ్ లిటరరీ ఫెస్టివల్!

### 'పల్లె..ప్రకృతే నా కవిత్వానికి పురుడు పోసింది!'-ప్రజాకవి గోరటి వెంకన్న




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఛాయ సాహిత్యోత్సవం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఘనంగా జరిగింది. ఓ బ్రాండెడ్ లిటరరీ ఫెస్టివల్‌గా ఈ వేడుక జరిగింది. తెలుగు సాహిత్యంలో లబ్దప్రతిష్టులైన కవులు,రచయిత్రులు, ప్రజాసంఘాల నుండి రాస్తున్న కవయిత్రులు పాల్గొన్నారు. బాల సాహిత్యం, రంగస్థలం పై చర్చలు జరిగాయి.ప్రచురణ సంస్థల వ్యవస్థ, లాభనష్టాలు, ప్రభుత్వ ప్రోత్సాహాలపై సదస్సులు జరిగాయి.లోగిలి-9, ముంగిలి-7,కితాబ్-14,ముచ్చట-14 సదస్సులు జరిగాయి. పాఠశాలస్థాయితో మొదలు పెట్టి కళాశాల, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు పుస్తకాలు చదివే అభిరుచిని పెంచాలని వక్తలు సూచించారు. పైరసీ పెరిగిపోతుందని, పుస్తకాలను ముద్రించి అమ్మడం కష్టం గా ఉందని ప్రచురణ సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు.ప్రభుత్వాలు గ్రంథాలయాలకు నేరుగా సెస్‌ను చెల్లించాలని,లైబ్రరీలుపుస్తకాలు కొనేలా ప్రభుత్వం చూడాలని కోరారు. పుస్తక ప్రచురణలపై జీఎస్టీ 18శాతం కేంద్రప్రభుత్వం పెంచిందని, ఇది ప్రచురణ సంస్థలు భారమని అన్నారు. అన్నిరంగాలకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు పుస్తక ప్రచురణ సంస్థలకు రాయితీలు ఇవ్వాలని సూచించారు.మనప్రాచీన వాగ్గేయకారులు, ప్రజాసాహిత్యం, తొలితరం కవులు, రచయితలు, సంస్కృత సాహిత్యం ..అధ్యయనం తన సాహిత్యానికి భూమికగా పనిచేసాయని,పల్లె ప్రకృతి, పల్లెపదాలు,జానపద సాహిత్యం నుండి సహజంగానే తనకు కవిత్వం,పాట అబ్బిందని ప్రజాకవి గోరటి వెంకన్న పేర్కొన్నారు. ఆధ్యాత్మికతలోని తాత్వికత, కవుల స్వచ్ఛమైన మనసు తనను ముగ్ధలను చేస్తుందని అన్నారు.

# పార్కుల్లో పుస్తక పఠనం విజయవంతం !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రంథాలయ ఉద్యమం నెల నెల కార్యక్రమాలలో భాగంగా వివిధ ప్రాంతాల్లో పార్కుల్లో పుస్తక పఠనోత్సవం విజయవంతంగా సాగింది హైదరాబాదులోని ఇందిరాపార్క్ లోపల ప్రముఖ కవులు రచయితలు పుస్తక ప్రచురణ సంస్థలు ప్రచురణ కర్తలు రచయిత్రుల ఆధ్వర్యంలో విజయవంతంగా పుస్తక పఠనం కవితోత్సవం జరిగింది

# ట్రినిటీ ఫిజియో కేర్ సెంటర్ ప్రారంభించిన అడిషనల్ డీసీపీ




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని దూద్ బౌలిలో ట్రినిటీ ఫిజియో కేర్ సెంటర్ ను హైదరాబాద్ సీటీ అడిషనల్ డీసీపీ అనంతుల రాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ డివిజన్ ఏసీపీ టీ.సుఖ్ దేవ్ సింగ్, సీనియర్ ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ కొండల శ్రీనివాస్ రావు, ట్రినిటీ ఫిజియో కేర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్. ప్రణయ్ రాజ్ సింగ్ బయాస్ తోపాటు పుష్పరాజ్ సింగ్ బయాస్, నీతా సింగ్ బయాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూమియో ధన్వంతరి డా. పి. యస్. కృష్ణమూర్తి స్మారక ప్రసంగం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంతర్జాతీయ హెూమియోపతి వైద్యుడు, ధన్వంతరి గ్రహీత డా. పిలక కృష్ణమూర్తి స్మారక ఉపన్యాసం హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. హిమయత్ నగర్, జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించి ,పలువురు ప్రముఖులకు నివాళులు అర్పించారు. అనంతరం సభా కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు డా.కె.గోపాలకృష్ణ అధ్యక్షత వహించి స్వాగతోపన్యాసం చేయగా, ప్రధాన కార్యదర్శి డా . జి.దుర్గాప్రసాద్ రావు , అసోసియేషన్ అందిస్తున్న వైద్య సేవలు, ఇతర కార్యక్రమాలను వివరించారు. దీనిలో భాగంగా ప్రతి ఏటా హెచ్. ఏం. ఎ. టి లో అక్టోబర్ మాసంలో నిర్వహించే రాజ్ రాణి కపూర్ స్మారక ప్రసంగం కూడా జరిగింది.డా. పి. యస్ . కృష్ణమూర్తి స్మారక ప్రసంగాన్ని నగరానికి చెందిన సీనియర్ గైనకాలజిస్ట్ , హెూమియోపతి ప్రాక్టిషనర్ డా. సయ్యద్ శామ్స్ బాబర్ ప్రధాన వక్త గా , డా. సాధికా ఉమైమా బాబర్ , డా. గౌతమ్ రాళ్లబండి , డా. ముస్కాన్ అగర్వాల్ లు ప్యానెల్ స్పీకర్ లు గా, ' ఎ క్వశ్చన్ హవర్ విత్ డా. బాబర్ ' కార్యక్రమాన్ని నిర్వహించారు . అనంతరం రాజ్ రాణి కపూర్ స్మారక ప్రసంగం లో, ఎమ్, ఎన్. ఆర్ హెూమియోపతి వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సి. రాజా హీరామ్స్ , ' ఎక్సప్లోరింగ్ హెూమియోపతిక్ అప్రోచ్ ఇన్ బై పోలార్ డిజార్డర్స్ ' అనే అంశం పై ప్రజెంటేషన్ ఇచ్చారు. డా. పి. యస్.కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పిలక రామకృష్ణ, ప్రత్యేక అతిధిగా విచ్చేసిన ఈ కార్యక్రమం లో, హెచ్ .ఎం. ఎ. టి. గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , ఐ.సి.ఆర్.హెచ్ ( క్లినికల్ ) డైరెక్టర్ డా. వేణుగోపాల్ గౌరి,హెూమియో ప్రాక్టిషనర్ లు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ప్రజా సేవే ప్రభుత్వ లక్ష్యం : కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ఓల్డ్ లింగోజిగూడ గ్రామంలో 35 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన సీసీ రోడ్ల పనులను జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆదివారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సాఫీగా ప్రయాణం చేయడానికి ప్రతి కాలనీలో రోడ్లను సక్రమంగా వేయించడం మా ప్రధాన లక్ష్యమన్నారు. డివిజన్ పరిధిలో ఎక్కడ రహదారులు దెబ్బతిన్నా వాటిని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రాధాన్యతతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నాము," అని పేర్కొన్నారు.

ప్రజా ప్రాభుత్వం సహకారంతో ఇప్పటివరకు డివిజన్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, పార్కులు వంటి అన్ని మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తున్నాము. కాలనీలా అభివృద్ధి, ప్రజల సౌకర్యం మా ప్రాధాన్యత అని తెలిపారు. కాలనీ వాసులు అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలని, రోడ్లపై చెత్త వేయకుండా శుభ్రత కాపాడాలని కోరారు.

కాలనీ సమస్యలపై ఎవరికైనా అవసరముంటే నేరుగా తాను లేదా తన కార్యకర్తలను సంప్రదిస్తే వెంటనే స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీను, శ్రీధర్, రాంబాబు, జైపాల్, ప్రసాద్,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# లక్ష్మి నర్సింహ నగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

▶▶ జూబ్లీహిల్స్ అభివృద్ధికి గోపీనాథ్ కృషి ఎంతో ఉంది

▶▶ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మాగంటి గోపీనాథ్ ఆశ్రయ సాధనకు కృషి చేస్తానని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ అన్నారు. ఆదివారం యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మి నర్సింహ నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి గోపీనాథ్ చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి గోపీనాథ్ శక్తి వంచన లేకుండా కృషి చేశారని, ప్రతి గల్లీ కోసం సంపూర్ణ అవగాహన, ప్రణాళిక కలిగిన వ్యక్తి గోపి నాథ్ అని తెలిపారు. కార్యక్రమం లో పార్టీ ఇంచార్జ్ సతీష్, యుసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్న కార్యక్రమం లో సునీత గోపీనాథ్ పాదయాత్ర ద్వారా పలువుర్ని కలిశారు.



# బోరబండలో పాలమూరు వాసుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బాబా ఫసియుద్దీన్



బోరబండ,మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా బోరబండ డివిజన్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా బోరబండ డివిజన్‌లో ఉంటున్న ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రజలతో సతీష్ మాదిగ గారి ఆధ్వర్యంలో లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు గారు, శ్రీమతి సీతక్క (దనసరి అనసూయ ) గారు,నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ , ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గారు, మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల్ సరిత , ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, నిరంజన్, వీరయ్య, వెంకటయ్య, సైదులు, మల్లేష్, రాంచంద్రం,కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు,ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిల్లలు పక్క తడుపుతున్నారా?

▶▶ ఆందోళన వద్దు ఐదేళ్ల వయసు వరకు అది సాధారణమే

▶▶ ఆ తర్వాతా కొనసాగితే వైద్యులకు చూపించాలి

▶▶ ఏఐఎన్‌యూ వైద్యుల సూచనలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: చిన్నపిల్లలు నిద్ర పోయే టప్పుడు పక్క తడపడం.. అంటే నిద్రలోనే మూత్రవిసర్జన చేయడం మనం తరచు చూస్తుంటాం. ఐదేళ్ల వయసు వచ్చేవరకు అలా చేయడం సర్వసాధారణమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే కొద్దిమందిలో మాత్రం ఏడు సంవత్సరాలు దాటినా కూడా అది కొనసాగుతుందని.. అలాంటి సంద ర్భాల్లోనే వైద్యుల వద్దకు వెళ్లాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. ఈ విషయం గురించి నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)కు చెందిన కన్సల్టెంట్ పీడియాట్రిక్, ట్రాన్సిషనల్ యూరాలజిస్ట్ డాక్టర్ అశ్విన్ శేఖర్ సమగ్ర వివరాలు తెలిపారు. పక్క తడపడం రెండు రకాలుగా ఉంటుంది. అది.. ప్రైమరీ, సెకండరీ. ప్రైమరీ అంటే పుట్టినప్పటి నుంచి దాదాపు చాలాసార్లు రాత్రిపూట మూత్రవిసర్జన చేస్తుంటారు. అదే సెకండరీలో అయితే రాత్రిపూట బ్లాడర్ నియంత్రణ ఎలాగో తెలిసిన కనీసం ఆరు నెలల తర్వాత కూడా పక్క తడుపుతారు. సాధారణంగా ఐదారేళ్ల వయసు వచ్చేవరకు పక్క తడపడం అనేది మామూలే. నిజానికి ఐదేళ్ల లోపు పిల్లల్లో 20% మంది ఇలా చేస్తారు. పదేళ్ల వయసులో ఉన్నవారిలో 3% మంది, 18 ఏళ్ల వయసువారిలో 1% మంది కూడా పక్కలు తడుపుతారు. ఇలా తడిపే అలవాటు అబ్బాయిల్లో ఎక్కువ. ప్రతియేటా 15% మంది పిల్లలు దీన్నుంచి బయటపడతారు. అదే చికిత్స చేయిస్తే ఇంకొంత త్వరగానే ఈ ఇబ్బంది నుంచి తప్పించుకోగలరు.

## అరోరా పీజీ కళాశాలల స్నాతకోత్సవం సమారోహ్ !




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రామంతాపూర్ లోని అరోరా పీజీ కళాశాలలు నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమం – సమారోహ్ 2025 ఆర్‌టిసి కళాభవన్ వేదిక లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలోని మొదటి పర్వమైన అధిజ్ఞానువాకం కి అధ్యక్షులు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరామ్ ముఖ్య అతిధి గా డీన్ అకడమిక్ అండ్ రీసెర్చ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ %ఒ% అడ్మినిస్ట్రేషన్, న్యూఢిల్లీ , ప్రొ. కుమార్ సురేష్ గారు, డిస్టింగ్విషెడ్ గెస్ట్ గా మార్కెటింగ్‌లో ప్రొఫెసర్ –%××వీ% కోజికోడ్ ప్రొ. శ్రీధర్ గూడ ఎమినెంట్ గెస్ట్ గా హైదరాబాద్ లోని డైరెక్టర్ – డిజిటల్ మరియు డేటా టెక్నాలజీస్ నోవార్టిస్ ఇండియా శ్రీ తేజ్ కుమార్ వంగవేటి గారు, స్పెషల్ గెస్ట్ గా వ్యవస్థాపక సీ ఈ ఓ – (పేయింగ్ గెస్ట్ ఆన్‌లైన్) హైదరాబాద్ శ్రీ కె హరి కృష్ణ గారు విచ్చేసారు.

అభిజ్ఞానువాకం పర్వంలో శ్రీ మహా సరస్రవధారీ ప్రవచన కిరీటీ డా గరికపాటి నరసింహ రావు గారు ఆధ్యాత్మిక స్ఫూర్తి భాషణం ఇచ్చి మంగళాశీస్సులు అందించడానికి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో అరోరా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ శ్రీ డా. నిమ్మటూరి రమేష్ బాబు గారు, చైర్మన్ శ్రీ నిమ్మటూరి అనుదీప్‌గారు, డైరెక్టర్స్ డా. ఎం. మాధవి, వివిధ వైస్ ప్రిన్సిపాల్స్ సి హెచ్ సతీష్ గారు, ఇ దేవేందర్ రావు గారు,విబాగాధిపతులుఅధ్యాపకులు, విద్యార్థులు,వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.స్నాతకోత్సవం సందర్భంగా 7 బంగారు పతకాలు, 40 ప్రతిభా పట్టాలు మరియు 920 డిగ్రీపట్టాలు విద్యార్థులకు అందజేశారు. అంకిత ముదేటి ,ధనుష్ తొడిచెట్టి అనే విద్యార్థులు ఎం సి ఏ కోర్స్ లోయూనివర్సిటీ ఫస్ట్ రాంక్ సంపాదించారు. అలాగే టాప్ టెన్ ఎం సి ఏ విద్యార్థులు ప్రతిభ పట్టాలు కైవసం చేసుకున్నారు. ఎం బి ఏ లో కంటల సాహితి, సకిలం రక్షిత మొదటి ర్యాంక్ సాధించారు.టాప్ పది ర్యాంకుల విద్యార్థులు సాధించిన వారందరు పతకాలు అందుకొన్నారు.

# ఫార్మసీ సర్టిఫికెట్ ఉన్న వారే మందులు విక్రయించాలి

## ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఫార్మసీ సర్టిఫికెట్ కలిగిన అర్హత గల వ్యక్తులు మాత్రమే మందులు విక్రయించాలని ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. ఆదివారం మేడ్చ ల్ మల్కాజిగిరి జిల్లా ఫార్మాసిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ లో ఔష ధాల విక్రయంపై ఏర్పడుతున్న సమస్యలపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ..ఫార్మసీ సర్టిఫికెట్ కలిగిన అర్హత గల వ్యక్తులు మాత్రమే మందులు విక్రయించాలనే నిబంధన అమలులో ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి అర్హత లేని వ్యక్తులు కూడా బహిరంగంగా ఔషధాలను అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలు నేరుగా ఔషధాలపై ఆధారపడి ఉంటాయని, అర్హత లేని వారి చేత ఔషధాల విక్రయం సమాజానికి ప్రమాదకర పరిణామాలను తెచ్చిపెడుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇది కేవలం చట్ట విరుద్ధమే కాకుండా ప్రజల ప్రాణాలతో ఆటలాడటమేనని, ఇలాంటి పరి స్థితులను అరికట్టేందుకు డ్రగ్ అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు. సమాజ ఆరోగ్య పరి రక్షణ కోసం ఫార్మసీ సర్టిఫికెట్ ఉన్న వారే మందులు విక్రయించా లన్న నిబంధనను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందిం చాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ అజిత్ కుమార్ గట్టు, సోమరాజ్ శేఖర్, జాయింట్ సెక్రటరీ భుజంగరావు, మల్కాజి గిరి మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు, అల్వాల్ మండల అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 23న లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ టోర్నమెంట్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రఖ్యాతి గాంచిన లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ టోర్నమెంట్ ను నవంబర్ 23న సరూర్ నగర ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ విఠల్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం బంజారాహిల్స్ లోని తమ సంస్థ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథి టైక్వాండో గ్రాండ్ మాస్టర్ జయంత్ రెడ్డి,... లతో కలిసి ఇందుకు సంబంధించిన పోస్టర్, టీ షర్ట్స్ ను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్ప పేరు ఉంది అని అన్నారు. ఈ ఈవెంట్ లో ఆరు సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు ప్రతి ఒక్కరూ ఈవెంట్లో పాల్గొనవచ్చునని తెలిపారు. 30 నిమిషాలలో ఎక్కువ రౌండ్ హౌస్ కిక్స్ ఎవరు చేస్తారో వారికి ఈ రికార్డు సొంతమవుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 1000 మంది పార్టిసిపెంట్స్ ఈ ఈవెంట్లో పాల్గొంటారని తెలిపారు. గజేందర్ కుమార్, అబ్దుల్లీ ఖలీల్ ఈ ఈవెంట్ కు న్యాయ




నిర్ణయితలుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు విద్యార్థులు చేరువయ్యేందుకు ఈవెంట్లు ఉపయోగపడతాయని ఈ కార్యక్రమంలో మాస్టర్ , ఆర్కే కృష్ణ , శ్రీధర్ ,నాగరాజు, గజేందర్,క్రీడాకారులు సంఘాలు తదితరులు,పాల్గొన్నారు

## హైదరాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 65 కేజీ విభాగంలో యువ వెయిట్ లిఫ్టర్ జి.యం. రేవంత్‌కు మొదటిస్థానం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: హైదరాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున జింఖానా మైదానంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీతాఫలమండి కి చెందిన క్రీడాకారుడు జి.యం. రేవంత్ యూత్ 65 కేజీ విభాగంలో స్నాచ్‌లో 98 కేజీలు, క్లీన్ అండ్ జర్క్ లో 121 కేజీలు మొత్తం 219 కేజీలు యెత్తి మొదటి స్థానం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కోచ్, శివకుమార్ మాట్లాడుతూ తాము ఎప్పుడు మంచి క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. హైదరాబాద్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలి. పట్టుదలతో సాధిస్తే ఏదయినా సాధించవచ్చు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఎప్పుడు తమ హైదరాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్జల నగేష్ (బిఆర్ఎస్) నాయకులు హైదరాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, రామ్ చందర్ నేషనల్ వెయిట్ లిఫ్టర్, ఎం. యోగేంద్ర్ '(రైల్వే) వెయిట్ లిఫ్టర్, రామకోటి (రైల్వే) వెయిట్ లిఫ్టర్, మల్లేష్ యాదవ్ హైదరాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వర్కింగ్ డీక్షులు, సీనియర్ వెయిట్



లిఫ్టర్ విచ్చేసారు. ఈ కార్యక్రమానికి సహకరించి విచ్చేసిన వారు చారి, బాల ప్రసాద్ సీనియర్ వెయిట్ లిఫ్టర్, గడ్డం మల్లేష్ సీనియర్ వెయిట్ లిఫ్టర్, రాజు యాదవ్, వేణు గోపాల్, జింఖానా వెయిట్ లిఫ్టింగ్ కోచ్ హేమలత, రాజు ఇంటర్ నేషనల్ పవర్ లిఫ్టర్, శ్రవణ్ కుమార్ సీనియర్ అంతర్జాతీయ పవర్ లిఫ్టర్, శివకుమార్ అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: చింతల్ కు చెందిన అయ్యప్ప ధర్మశాస్త్ర సేవసమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో ఆదివారం 300 మంది రోగి సహాయకులకు, అభా గ్యులు, అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు. గత దశాబ్దకాలంగా అయ్యప్ప ధర్మశాస్త్ర సేవసమితి నేతృత్వంలో అనేక సామాజిక, ఆధ్మాత్మిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎస్వి కోటేశ్వరరావు దంపతులు హాజరయ్యారు. ఈ



కార్యక్రమం లో అయ్యప్ప ధర్మశాస్త్ర సేవసమితి అధ్యక్షుడు వెంకటేష్ 'బొంబాయి గురుస్వామి) ప్రతినిధులు కేవీ రాజేంద్రప్ర సాద్, పుల్లారావు, శ్రీనివాస్, జనార్ధన రెడ్డి, శివకిషోర్, సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్, కృష్ణ మూర్తి, ఈశ్వర్ రెడ్డి, హరిప్రసాద్, తిరుపతిరావు, రమేష్ యాదగిరి, రేణు, నాగయ్యశస్త్రీ, కేసన, చంద్ర శేఖర్‌లు పాల్గొన్నారు.

# 'పరిష్కృత' కథాసంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : హైదరాబాద్ ఉమెన్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో 2024 డిసెంబర్‌లో నిర్వహించన కథాకార్యశాల నిర్వహించడం జరిగింది. 30మందికి పైగా పాల్గొన్న రచయిత్రులు రాసిన కథలను పుస్తకంగా తీసుకువచ్చారు. మొత్తం 16మంది రాసిన కథలలతో పరిష్కృత-కథాసంపుటిగా తీసుకురావడం జరిగింది. రచయిత్రి చందనాల సుమిత్ర సభకు అధ్యక్షత వహించారు. జి.కళావతి పుస్తక పరిచయం చేసారు. పీ ఓ డబ్ల్యూ సంధ్య పుస్తకాన్ని ఆవిష్కరించారు.హస్మిత ప్రచురణల ద్వారా 10పుస్తకాలు వెలువడ్డాయి. కుటుంబ వ్యవస్థలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వివక్షను వివక్షలోని వైవిధ్యాలపై రచయిత్రులు రాసిన కథలే 'పరిష్కృత' గ్రంథంగా వెలువడింది.ఛాయ సాహిత్య సభల్లో ఈ పుస్తకావిష్కరణ జరగడం విశేషం.ఈ మేరకు ఈ వివరాలను రచయిత్రి విజయబండారు తెలిపారు.

## సెయింట్ పాల్స్ చర్చ్‌లో ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సనత్ నగర్ సెయింట్ పౌల్స్ చర్చ్‌లో నిర్వహించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి జూపల్లి కృష్ణ రావు, పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. వీరందరూ యేసు క్రీస్తు సన్నిధిలో ప్రార్థనలు అర్పించి, దేవుని ఆశీర్వాదాలు పొందారు. సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి, సేవా భావం విస్తరించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ మరియు క్రైస్తవ సంఘ నాయకులు అతిథులను ఆత్మీయంగా స్వాగతించి, పవిత్ర జలంతో ఆశీర్వదించి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలవాలని దేవుని ప్రార్థించారు.

# శారదానగర్‌లో ఆకట్టుకున్న నారుమంచి దామోదరా లీల ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం శారదానగర్, వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో 4వ రోజు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిగింది. ఆధ్యాత్మిక ప్రవచన కర్త, పండితులు, కవి నారుమంచి వెంకట అనంతకృష్ణ శర్మ చే దామోదరా లీల ప్రవచనం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి భక్తులు, దేవాలయ కమిటి సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రవచనం ముందర దేవాలయ కార్యవర్గ సభ్యులు యజ్ఞ భగవాన్ అధ్యక్షులు, సుబ్బారావు కార్యదర్శి, సుగ్గున శ్రీరాములు, నారుమంచి వెంకట అనంత కృష్ణ శర్మను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి డా. సిరిపురపు అప్పారావు, చల్లా రామక్రిష్ణ, రామచంద్రమూర్తి తదితర పెద్దలు హాజరయ్యారు. కార్యక్రమానికి సహకరించిన దేవాలయ కార్యవర్గ సభ్యులకు, సన్మానించిన పెద్దలకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన సుగ్గున శ్రీ రాములుకు వనస్థలిపురం భక్త సమాజం తరపున సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 2న బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం

- రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- నవంబర్ రెండవ వారంలో రాష్ట్ర అన్నీ జిల్లా కేంద్రాలలో నిరసన దీక్షలు
- నవంబర్ మూడో వారంలో రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ప్రదర్శనలు
- నవంబర్ 4వ వారంలో ఢిల్లీలో రాహుల్ గాంధీ, నరేంద్ర మోడీలను కలుస్తాం
- బీసీల పోరాటాన్ని గల్లీ నుంచి నుండి ఢిల్లీ వరకు చేపడతాం : బీసీ జేఏసీ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని దశలవారీగా చేపట్టి , బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధించేవరకు బిసి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చే వరకు బీసీల పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ జేఏసీ నేతలు నేతలు వెల్లడించారు . ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. దీనికి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, కో చైర్మన్ దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణలు పాల్గొని మాట్లాడారు . బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు 18వ తేదీన జరిగిన రాష్ట్ర బంద్ చరిత్ర సృష్టించిందని, బీసీల బంద్ దేశ పాలకుల గుండెల్లో గుబులు రేపిందని అన్నారు. తెలంగాణ లో ఉన్న బీసీల బలమేందో బలగమేందో దేశం మొత్తం చూసిందని చెప్పారు . బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని గల్లి నుండి ఢిల్లీ వరకు ఉధృతం చేయడానికి వచ్చేనెల నవంబర్ రెండవ తేదీన హైదరాబాద్ లోని కళింగ భవన్ లో బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు .నవంబర్ రెండవ వారంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజకవర్గ మండల కేంద్రాలలో నిరసన దీక్షలు చేపడతామని, నవంబర్ మూడో వారంలో పల్లె నుండి పట్నం వరకు బారి ర్యాలీలు, ప్రదర్శనలు చేపడతామని, బీహార్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఢిల్లీకి వెళ్లి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిని కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కోరుతామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు . వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకతంగా బీసీ జేఏసీ నీ విస్తృత పరుస్తామని అన్నారు. రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలోనే బీసీ ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. బీసీ రిజర్వేషన్లను పెంచడానికి రాజ్యాంగ సవరణ ఒకటే పరిష్కార మార్గమని సూచించారు. దీనికోసం కేంద్రంలోని బిజెపి, ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ లపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధించేలా పోరాడుతామని ఆయన అన్నారు . బిసి జేఏసీ కో చైర్మన్ దాసు సురేష్ మాట్లాడుతూ, బీసీ జేఏసీ రిజర్వేషన్ల సాధన కోసం స్వతంత్ర ఉద్యమాన్ని చేపడుతుందని ఈ క్రమంలో కలిసివచ్చే రాజకీయ పార్టీలు, సంస్థలు, ప్రజాస్వామ్య లౌకిక శక్తుల మద్దతు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి రైలు రోకో, రహధారుల దిగ్బంధం లాంటి కార్యక్రమాలు చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42 శాతం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు . ఈ సమావేశానికి బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరసింహ నాయక్, గూడూరు భాస్కర్, ఉదయ్ నేత, బండి గారి రాజు, సందీప్ ముదిరాజ్ , విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సర్జరీ ఒక కొత్త యుగానికి నాంది

## 'గైనకాలజీలో రోబోటిక్ హారిజన్స్' సమావేశంలో డాక్టర్ మంజుల అనగాని

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గైనకాలజికల్ ఎండోస్కోపిస్ట్స్ – తెలంగాణ చాప్టర్, అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ కలిసి, బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ సహకారంతో తాజ్ డెక్కన్‌లో "రోబోటిక్ హారిజన్స్ ఇన్ గైనకాలజీ" పేరుతో ఒక రోజు వైద్య విద్యా సమావేశాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణలో కొత్త దిశను చూపించారు. ప్రముఖ సర్జన్లు, అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, గైనకాలజీ శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వం, భద్రత, త్వరిత రికవరీకి దారితీసే రోబోటిక్ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీల తాజా సాంకేతిక ధోరణులపై చర్చ జరిగింది. ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమం, సైన్స్, టెక్నాలజీ మంత్రి సి. దామోదర్ రాజ నరసింహ ప్రారంభించారు. శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వాన్ని పెంచడంలో, ఆధునిక వైద్యసేవలను ప్రజలకు చేరువ చేయడంలో రోబోటిక్ వ్యవస్థల పాత్రను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, డాక్టర్ ఎస్. శాంత కుమారి, డాక్టర్ మంజుల అనగని, డాక్టర్ సుజల్ మున్షి, డాక్టర్ అతుల్ గణత్ర మరియు డాక్టర్ కళ్యాణ్ బర్మాడే పాల్గొన్నారు. బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ భారతదేశంలో ప్రముఖ రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సల కేంద్రంగా పేరు తెచ్చుకుంది. కేర్ వాత్సల్య ఉమెన్ %ం% చైల్డ్ ఇన్‌స్టిట్యూట్ క్లినికల్ డైరెక్టర్ విభాగాధిపతి పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మార్గదర్శకత్వంలో హిస్టెరెక్టమీ, మైయోమెక్టమీ, ఎండోమెట్రియోసిస్ వంటి ఆధునిక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, "రోబోటిక్ టెక్నాలజీతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, తక్కువ ఇన్వాసివ్‌గా జరుగుతాయి. ఇది రోగులకు త్వరగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది.



మహిళల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం కోసం క్లినికల్ ఎక్సలెన్స్ నిరంతర అభ్యాసంపై మేము దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వైద్య శిక్షణ కొత్త ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ఆసుపత్రి కట్టుబాటును బలంగా చూపిస్తూ, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "క్లినికల్ నాలెడ్జ్‌ను పంచుకోవడం, వైద్యం లో ప్రొసీజర్ల మెరుగుపరచడం కోసం ఏర్పాటైన శిక్షణ వేదికలకు మద్దతు ఇవ్వడం మాకు ముఖ్యమని మేము నమ్ముతున్నాం. కేర్ బంజారా హిల్స్ సాంకేతికత, శిక్షణ, సహకార క్లినికల్ విధానాల ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణను మరింత ముందుకు తీసుకెళ్తోంది." ఈ శాస్త్రీయ కార్యక్రమంలో ప్రత్యక్ష రోబోటిక్ సర్జరీ ప్రదర్శనలు, నిపుణుల చర్చలు, అలాగే వైద్యులు, పరిశోధకులు కలిసే ఆధారాల ఆధారిత సెషన్‌లు ఉన్నాయి. రోబోటిక్ గైనకాలజీ రంగంలో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి, వైద్యులు సమూహంగా నేర్చుకోవడానికి ఈ కార్యక్రమం ముఖ్యమైన వేదికగా నిలిచింది.

# పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ బాధితులు

- బొటానికల్ గార్డెన్‌లో వైవిధ్యంగా పింక్ పిక్నిక్
- కిమ్స్ గచ్చిబౌలి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహణ
- మహిళల కోసం కస్టమైజ్డ్ బ్రాసరీలు






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళలకు వచ్చే పలు రకాల క్యాన్సర్ల గురించి అవగాహన కల్పించేందుకు నగరంలోని బొటానికల్ గార్డెన్స్‌లో పింక్ పిక్నిక్ పేరుతో ఒక వైవిధ్యమైన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన కిమ్స్ గచ్చిబౌలి ఆస్పత్రి ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు వెయ్యి మందికి పైగా మహిళలు హాజరయ్యారు. ఇందులో ప్రధానంగా కేవలం అవగాహన కార్యక్రమాలు మాత్రమే కాకుండా పలు రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడంతో ఇది ఒక ఆహ్లాదకరమైన పిక్నిక్‌లా అందరికీ అనిపించింది. ఇక్కడ పిల్లలకు, పెద్దలకు అందరూ ఆస్వాదించేలా ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. యోగా, డైట్, సౌండ్ థెరపీ, డాన్స్ లాంటి పలు రకాల స్టాల్స్ ఇందులో ఉన్నాయి. వీటితోపాటు బ్రెస్ట్ సెల్ఫ్ పరీక్షలు కూడా ఒక స్టాల్‌లో నిర్వహించారు. మహిళలు ఎవరికి వారే ఈ పరీక్ష చేసుకునేలా అక్కడున్న వాలంటీర్లు శిక్షణ ఇచ్చారు. పలు రకాల స్నాక్స్, బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు.. మహిళలకు ఉపయోగపడే పలు రకాల అంశాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. అందులో అన్నింటికంటే విభిన్నంగా ఉన్నవి.. సర్వైకల్ క్యాన్సర్‌కు స్వీయ పరీక్ష కిట్లు. గుజరాత్‌కు చెందిన అయోటా అనే సంస్థ ఈ ఎం–కిట్‌ను రూపొందించింది. రుతుస్రావం సమయంలో ఉపయోగించే శానిటరీ నాప్కిన్ల మీద ఉండే రక్తం మీద ఈ స్ట్రిప్ పెడితే చాలు. వీటిద్వారా ఎవరికి వారు స్వీయ పరీక్ష చేసుకోవచ్చు. దీంతో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉందో లేదో తెలుస్తుంది. ఇంతవరకు ఇలాంటి పరీక్షలకు ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేది. అందుకు చాలామంది వెనకాడడంతో ఇప్పుడు ఈ కిట్లను రూపొందించి ప్రవేశపెట్టారు. దీంతోపాటు..మహిళలంతా సాధారణంగా బ్రాసరీలను దుకాణాలకు వెళ్లి కొనుక్కుంటారు. అక్కడ సైజుల వారీగా మాత్రమే ఉంటాయి. అవి కొంతమందికి సరిపోవు. అయితే పెద్దగా, లేకపోతే చిన్నగా అవుతాయి. అందువల్ల మహిళలు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ ఇబ్బందులను అధిగమించడానికి ప్రత్యేకంగా మహిళల కోసం కస్టమైజ్డ్ బ్రాసరీలు రూపొందించే ఒక బెంగళూరు సంస్థ కూడా తమ స్టాల్‌ను ఈ పింక్ పిక్నిక్‌లో ఏర్పాటుచేసింది. ఈ స్టాల్‌కు కూడా మహిళల నుంచి ఆదరణ బాగా కనిపించింది. గతంలో రొమ్ము క్యాన్సర్ బారిన పడి, శస్త్రచికిత్స, ఇతర చికిత్సలు చేయించుకున్న తర్వాత పూర్తి ఆరోగ్యంతో జీవిస్తున్న పలువురు మహిళలు ఇక్కడకొచ్చి, తమ విజయ గాధలను వివరించారు. క్యాన్సర్ వస్తే ఇక మరణమే శరణ్యం అనుకోవాల్సిన అవసరం లేదని, తమ జీవితాలే అందుకు ప్రత్యక్ష నిదర్శనమని వాళ్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డా. భాస్కర్ రావు, గచ్చిబౌలి యూనిట్ రిజనల్ డైరెక్టర్ కిషోర్ రెడ్డి, కిమ్స్ గచ్చిబౌలి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకితా చావ్లా , ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పవన్ జొన్నాడ , కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బాయన భవ్య, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మేకల లక్ష్మారెడ్డి, కన్సల్టెంట్ మైక్రోవాస్క్యులర్, రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ వి.ప్రజ్యోత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్, వినూత్నంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్

- ఇప్పటికి 2000 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు
- క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు.. క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు. నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి.. క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు




వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి, కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# 60 వసంతాలుగా కొనసాగడం గర్వకారణం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎఐటియుసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో 60 వసంతాలుగా కొనసాగడం ఎంతో గర్వకారణం అని భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి , శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా ఆదివారం హిమాయత్ నగర్ లో జరిగిన సమావేశంలో సాంబశివ రావు మాట్లాడారు. ప్రభుత్వ రంగంలో ఇంత సుదీర్ఘ కాలం పాటు గుర్తింపు పొందిన యూనియన్ గా ఉండటం దేశంలోనే ప్రథమం అన్నారు . ఇటీవల కాలంలో కొందరు అధికారులు యూనియన్ నాయకులను మినహాయించకుండా బదిలీలు జరిపితే , రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకొని వాటిని రద్దు చేసి, వారికి రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జుల్కై 2023 నుండి అమలుకావాల్సిన వేతన సవరణను 44శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, ఐదు విడతల కరువు భత్యం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, ఇ . ఎస్.ఐ. విభాగం లో జి.ఓ.126 సవరించాలని , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పూర్వపు పెన్షన్ విధానాన్ని పునఃరుద్దరించాలని, 317 జి.ఓ. ద్వారా ఇప్పటికీ న్యాయం జరుగని ఉద్యోగులందరినీ తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్‌ను రద్దుపరిచి ఆ స్థానంలో సెకండరీ హెల్త్ సర్వీసెస్ డైరెక్టోరేట్ ఏర్పాటు చేయాలని అన్నారు. యూనియన్ అధ్యక్షులు యం. ఎస్. మూర్తి మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉద్యోగులకు ల్యాబ్, ఎక్స్‌రే, ఇ.సి.జి, శిక్షణను పునఃప్రారంభించాలని, రేడియోగ్రాఫర్ లకు ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రధాన కార్యదర్శి పి. ఇందిరా శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళ నర్సింగ్ ఆర్డర్లీ లకు ఇస్తున్న అదనపు ఇంటి అద్దె అలవెన్స్ పురుషులకు కూడా చెల్లించాలని కోరారు. అలాగే అసిస్టెంట్ కమీషనర్ (నర్సింగ్) పోస్ట్ ను తక్షణం భర్తీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రేడ్ యూనియన్ బాధ్యులు వి.ఎస్.బోస్ , యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వి.వేణు కుమార్, సలహాదారు ఎం.సి.ఎస్.రాజు. ,ఉప ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసాచారి, ఎస్.శివానంద్, ఉపాధ్యక్షులు పి.నర్సయ్య, పి.స్వాతి, అమృత్‌రావు, వెంకట్రావు , కవిత, కార్యదర్శులు యం.మధుసూదన్ రెడ్డి, పి.సరస్వతి, ఆర్.జగన్ మోహన్ రావు, పి.రామారావు, పి.కిషన్, కోశా ధికారి కె. సుశీల నాయకులు శ్రీదేవి , సతీష్ , విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాల సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వం ముందుకు రావాలి

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి–ఆర్.కృష్ణయ్య డిమాండ్**



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ హాస్టళ్ళు,గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని ,అద్దె బకాయిలు ప్రభుత్వం చెల్లించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని ,ప్రభుత్వ భూములను అమ్మరాదని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.రాజ్యసభ సభ్యుడు,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఈ ధర్నా జరిగింది.విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు.గుజ్జసత్యం,నీల వెంకటేశ్,అనంతయ్య, రాజేందర్,మోదీ రాందేవ్,కౌశిక్,శివ,నరేశ్ గౌడ్,జి.పద్మ,అనురాధమ్మ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.కాలేజీ హాస్టల్ విద్యార్థులకు బస్‌పాస్ ,ఇతర చిల్లర ఖర్చులకు ప్రతి ఒక్కరికి బాలికలకు నెలకు రూ.1000, బాలురకు రూ.800 పాకెట్ మనీ మంజూరు చేయాలని ఆర్.కృష్ణయ్య కోరారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారు.హాస్టళ్ళకు ముగ్గురు వర్కర్లు సరిపోవడం లేదని మరో ఇద్దరు వర్కర్లను నియమించాలని కోరారు.100కంటె ఎక్కువ విద్యార్థులు వుంటే 25మంది 1 వర్కర్ చొప్పున సిబ్బందిని నియమించాలని తెలిపారు.గదులు పెంచాలని, గదికి 4గురు విద్యార్థులు, నాలుగు బెడ్స్ ఉండేలా చూడాలని, దోమతెరలు కూడా ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య సూచిచారు .ఇంజనీరింగ్, యంబిఏ, యంసీఏ,ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్–కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని లేకుంటే 6వేలమందితో ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని, చట్టబద్ధంగా రిజర్వేషన్లు బీసీలకు అందేలా చూడాలని ఆయన కోరారు.బీసీ యువజన సంఘం నేతలుపెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు

# షేక్‌పేట్ డివిజన్ జయనగర్‌లో మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ జయనగర్ లో మైనార్టీ సోదరులు ఘనంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మైనార్టీ సోదరులు నవీన్ యాదవ్ ని ఆత్మీయంగా ఆహ్వానించి, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. సమావేశంలో మాట్లాడుతూ నవీన్ యాదవ్.. మత, కుల, వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం, అభివృద్ధి అందించడమే నా లక్ష్యం. మైనార్టీ సోదరుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతాను" అని హామీ ఇచ్చారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ నవీన్ యాదవ్ పై తమ పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, యువత స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీగిరి పద్మావతి వెంకటేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీనివాసనగర్‌లోని శ్రీగిరి పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జీర్ణోద్ధరణ పూర్వక మహాసంప్రోక్షణ మహాకుంభాభిషేకంలో భాగంగా పలు ఆధ్మాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన బింబపరీక్షా శాంతి హోమంకు విజయవాడకు చెందిన అష్టాక్షరీ పీఠాధిపతి త్రిదండి అష్టాక్షరీ సంపత్ కుమార రామానుజ జీయర్‌స్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 27 వ తేదీ సోమవారం ఘృతకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.ఓ. రాజేష్ కుమార్, కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, ఆధ్మాత్మికవేత్తలు పెద్దసంఖ్యలో హాజరై ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలను కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, ఆత్మరామసూర్య సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, శివశంకరన్, నారాయణన్, సుజయ్ ప్రకాశ్, శ్రీహరిలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

**శెట్టిబలిజ కార్తీక మాస వనసమారాధనలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహభావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ సాయి బాబా ఆలయ ప్రాంగణంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం కార్తిక మాస వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి రామకృష్ణ, మట్టపర్తి బాలరాజు, సోమశేఖర్, మట్టపర్తి మూర్తి, కొప్పిశెట్టి పేరుశెట్టి, పాండు, సురేష్, సతీష్, రమణ, నాగు తదితరులు పాల్గొన్నారు

# పాతబస్తీలో చిరుధాన్యాలపై ప్రతిజ్ఞ

**మిల్లెట్లపై విస్తృతంగా అవగాహన సదస్సులు**



చార్మినార్, మేజర్ న్యూస్: చిరుధాన్యాల ఉపయోగం, వినియోగం విషయంపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఐ సి ఏ ఆర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీడ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్. కన్నబాబు వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులలో గ్లోబల్ యూత్ లీడర్లు, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తున్నట్లు ప్రకటించారు. ఇండియా యాక్ట్ ఫర్ ఫుడ్, గ్లోబల్ యూత్ లీడర్ ఉషశ్రీ సుంకరి అధ్యక్షతన శనివారం రాత్రి గౌలిపుర కమ్యూనిటీ హాల్ లో జరిగిన చిరుధాన్యాల ఇండైజనేస్ ఫుడ్ పై జరిగిన అవగాహన సదస్సులో ప్రిన్సిపల్ సైంటిస్ట్ కన్నబాబు తో పాటు గౌలి పురా కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, మిల్లెట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు రోడ్డ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నరహరి రావు, జిహెచ్‌ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకట్రావు, దయానిధి, కాలుష్య నియంత్రణ మండలి అధికారి స్వప్న , సామాజిక కార్యకర్త , సీనియర్ జర్నలిస్ట్ మ్యాడమ్ మధుసూదన్ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల వినియోగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గ్లోబల్ యూత్ లీడర్ ఉషశ్రీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలను నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటామని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటామని గౌలిపుర కార్పొరేటర్ భాగ్యలక్ష్మి సదస్సుకు హాజరైన అందరితో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన ఈ సదస్సులో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఘనంగా "మాస్" అధ్యక్షుడు కటకం నర్సింగరావు జన్మదిన వేడుకలు

- కటకం జన్మదిన వేడుకలకు బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరు
- భారీగా తరలివచ్చిన బీసీ నేతలు
- పెద్ద ఎత్తున సన్మానాలు, సత్కారాలు
- నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేయడమే తన లక్ష్యం
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అన్ని వర్గాలకు కృతజ్ఞతలు : కటకం నర్సింగరావు







హైదరాబాద్, మేజర్ న్యూస్:మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజల శ్రీనివాస్ గౌడ్ తో పాటు పలువురు కుల సంఘాల ప్రముఖులు పాల్గొని కటకం నర్సింగరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద కేక ను కట్ చేసి హాజరైన ప్రముఖులు అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు మాట్లాడుతూ జన్మదిన వేడుకలు అంటే నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ సమాజాభివృద్ధికి కృషి చేసినప్పుడే జన్మదినోత్సవానికి సార్ధక ఉంటుందన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, నరసింహ బెస్త, నేరెళ్ల దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, విద్యాసాగర్, దుర్గ రాణి, బచ్చునబోయిన శ్రీనివాస్ యాదవ్ గోద మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, పెద్దవూర బ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆవుల వెంకట యాదవ్, శంకర్ గంగపుత్ర, శంకర్ ప్రజాపతి, దశరథ సాగర్, మహంకాళి సదాశివుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కస్తూరి అశోక్, దశరథ రజక, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గన్ కల్చర్‌కు అడ్డాగా తెలంగాణ రాష్ట్రం : విశ్వ హిందూ పరిషత్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో పోలీసు అధికారులకే రక్షణ కరువైందని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆరోపించారు. రాష్ట్రంలో గన్ కల్చర్ విపరీతంగా పెరిగిపోతోందని, జిహాదీ మూఖల వీరాంగం భయభ్రాంతులు సృష్టిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం బాలస్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. నిన్నగాక మొన్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పట్టపగలే విధుల్లో ఉన్న ఓ పోలీసు కానిస్టేబుల్ ను కత్తితో చంపిన ఘటన మరువకముందే, గ్లోబల్ సిటీగా పేరొందిన హైదరాబాదులో మారణాయుధాలు నాట్యం చేస్తున్నాయన్నారు. భాగ్యనగర్ లో పట్టపగలే ఐపీఎస్ ఆఫీసర్ పై కాల్పులకు తెగబడితే, జిహాదీల బరితెగింపు ఎంత పెరిగిపోయిందో సమాజం తెలుసుకోవాలన్నారు. ఒక్కో జిహాదీపై 100 వరకు కేసులు ఉన్నా కూడా చార్జిషీట్ వేయకుండా వాళ్లపై పోలీసులు ఎందుకోసం ఉదాసీనత ప్రదర్శిస్తున్నారో తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న అక్రమ మారణాయుధాలను గుర్తించి, రౌడీషీటర్లను వివరాలను బయటపెట్టాలన్నారు. వెంటనే రౌడీషీటర్లు, చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించే జిహాదీల పై ఉక్కు పాదం మోపాలని, లేదంటే ఈ తెలంగాణ ప్రజలు రాష్ట్ర పోలీసు యంత్రాంగం పై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలకకుండా, శాంతిభద్రతల విషయంలో ఉగ్ర జాడలు జిహాదీ వ్యవహారానికి సంబంధించిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు యంత్రంగానికే రక్షణ కరువైన ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలకు ఎటువంటి భరోసా కల్పిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని బాలస్వామి ప్రశ్నించారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇటీవల గోరక్షకులపై కూడా జిహాదీముకలు కాల్పులకు తెగబడిన విషయం రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు పరిశీలిస్తుంటే.. పోలీస్ యంత్రాంగానికి రౌడీషీటర్లు సవాలు విసురుతున్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం స్పందించి రౌడీషీటర్లు, అక్రమ మారణాలు కలిగిన వ్యక్తుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

# అబ్దుల్‌కలాం నేషనల్ ప్రతిభా అవార్డు పొందిన డాక్టర్ బాలగోని వెంకట్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ గేయరచయిత డాక్టర్ బాలగోని వెంకట్ జాతీయ స్థాయి పురస్కారమైన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డును పొందినట్లు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం మాడ్గుల క్షేత్రసహాయకులు ముద్దం కృష్ణగౌడ్ తెలిపారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌతెర్న్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 32మందికి ఈ పురస్కారాలు అందజేయగా వారిలో ఒకరైన బాలగోని వెంకట్‌కు ఈ అరుదైన అవకాశం దక్కినట్లు ముద్దం కృష్ణగౌడ్ వివరించారు. ఈమేరకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు వెంకటేశ్వర మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో సౌతెర్న్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి. నాగయ్య, జాతీయ కన్వీనర్లు పి. రాజరత్నకుమార్, రాయలసీమ ఇంచార్జ్ ఎస్.పి రసూల్, మాజీ ఎమ్మెల్సీ, ఎస్‌పిఎల్‌టిఓ గౌరవాధ్యక్షులు కె.ఎస్ లక్ష్మణరావుల చేతులమీదుగా డాక్టర్ బాలగోని వెంకట్ జాతీయస్థాయి పురస్కారం అందుకున్నట్లు కృష్ణగౌడ్ తెలిపారు.నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే స్వయం కృషితో ఎదిగిన వెంకట్‌కు ఈ పురస్కారం దక్కడం పట్ల గౌడ సంక్షేమ సంఘంతో పాటు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# వైన్‌షాపు టెండర్లకు నేడు శంషాబాద్‌లో లక్కీ డ్రా

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26):
ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలోని 17 మద్యం షాపులకు మొత్తంగా 642 మంది దరకాస్తు చేసుకున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్‌చౌహాన్ తెలిపారు. గతనెల 26 నుండి ఈనెల 23వరకు వచ్చిన మద్యంషాప్ టెండర్లకు సోమవారం శంషాబాద్ మల్లికా కన్వెన్షన్ హాల్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా లక్కీ డ్రా తీయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు లక్కీ డ్రా వివరాలను ఆదివారం సి.ఐ బద్యానాథ్ చౌహాన్ వెల్లడిస్తూ ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మొత్తం 17 షాపులు ఉండగా వాటిలో మాడ్గుల మండలంలోని మూడు వైన్ షాపులకు గాను మాడ్గుల వైన్ షాప్‌కు 26, ఇర్విన్ వైన్‌షాప్‌కు 30, కొల్కులపల్లి వైన్‌షాప్‌కు 26 మంది దరకాస్తులు చేసుకున్నట్లు తెలిపారు.

## భారత ప్రధాని నరేంద్రమోది 127వ మన్ కీ బాత్ కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః భారత ప్రధాని నరేంద్రమోది 127వ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బూత్ నెంబర్ 60లో మోది ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ దేశ సంస్కృతులు పండుగల గురించి వివరించడం జరిగింది అలాగే ఈ నెల 22న కొమరం బీమ్, నవంబర్ 7న సర్దార్ వల్లభాయ్ పటే ల్ జయంతి వేడుకలను గుర్తు చేస్తూ వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంకణాల శివరాం రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ మధు ఓర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాచారంలో ఉచిత వైద్య శిబిరం





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ః (అక్టోబర్ 26): అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధి బాచారంలో ఆదివారం మాధవాస్ న్యూరో క్లినిక్ ఆధ్వర్యంలో ప్రముఖ నరాల వైద్యుడు కలకుంట్ల హేమంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ సంతోష కిషన్, ఉపసర్పంచ్ ప్రభాకర్, దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, జగదీష్, పటేల్ కిరణ్ సమన్వయంతో ఏర్పాటు చేయగా, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారికి ఉచిత నరాల పరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలు, ఇతర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ హేమంత్ తెలిపారు. నరాల సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, సమయానికి నిర్ధారణ, చికిత్స ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమంలో డా. సందీప్, రాకేష్, నాగరాజు, నరేందర్, విఘ్నేష్, పరమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ కుటుంబానికి తోడ్పాటు



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పంది శ్రీధర్ రోడ్డు ప్రమాదంలోగత నెల రోజుల క్రితం మరణించాడు. ఆదివారం రోజు శ్రీధర్ తో పదవ తరగతి వరకు చదువుకున్న తన స్నేహితులు టెన్త్ బ్యాచ్ ( 2015 - 16 ) శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదారుస్తూ ధైర్యం చెప్పారు. తమ మంచి స్నేహితున్ని కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన చెందారు. శ్రీధర్ లేకపోవడం కుటుంబానికి తీరని లోటని, తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ప్రస్తుతానికి చిరు సహాయకంగా కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు అందించామని, భవిష్యత్తులో క్లాస్మెంట్ కుటుంబానికి అండగా ఉంటామని, పిల్లల చదువు విషయంలో తమ తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.